అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-కడప : బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి. దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.జిల్లాలో టపాసులు ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా డయల్ 100 గాని, స్థానిక పోలీసు స్టేషన్‌లో గాని సమాచారం అందించాలి. జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐపియస్ గారు శుక్రవారం తెలిపారు. ప్రమాదాలకు తావులేకుం డా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారు లకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు చేశారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక నిరోధక సామాగ్రిని

-4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 26, అక్టోబరు 2024 | 8 పేజీలు

మెడికల్ షాపులలో తనిఖీలు

విశాలాంధ్ర-కడప : కడప పట్టణంలోని ఎస్ ఎఫ్ సి స్ట్రీట్ నందు ఔషధ నియంత్రణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ .నాగ కిరణ్ పర్యవేక్షణలో కడప డ్రగ్ ఇన్స్పెక్టర్ జి .మాధవి మరియు రాయచోటి డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎస్.జయచంద్ర వారు 24 .10 .2024 నాడు పత్రికలలో వచ్చిన మత్తుమందుల అమ్మకాల మీద వచ్చిన వార్తలు విషయమై పలు మెడికల్ షాప్ లలో శుక్రవారం తనిఖీలు చేయడం జరిగినది. మరియు మత్తు కలిగించే మందులు అమ్మకపు రికార్డులను పరిశీలించడం జరిగినది. నిబంధనలను ఉల్లంఘించి అమ్మకాలు చేసిన నివేదికలను తగు చర్యలకై పై అధికారులకు సమర్పించడం అయినది. ఈ తనిఖీలకు కడప పోలీస్ శాఖ సహకారము లభించినదని డగ్గి ఇన్స్పెక్టర్ వారు తెలియజేశారు.

ఉపాధి పనుల్లో బయటపడని అక్రమాలెన్నో...!

విశాలాంధ్ర-రాయచోటి: మండలాల్లో కూలీలు వలస బాట పట్టకుండా కనీసం వంద రోజులు పని కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం 2005ను అమలు చేస్తుంది. ఈ పథకంలో కూలీలకు పనులు కల్పించడం ఒక వంతయి తే అక్రమార్కులకు వరంగా మారుతుందని పలు సామాజిక తనిఖీలలో వెల్లడవుతుంది. క్షేత్రస్థాయిలో పనులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడంతో భారీగా ఒక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. సోషల్ ఆడిట్ సిబ్బంది ఆ పనుల తనిఖీకి వెళ్లినప్పటికీ గుర్తించినవి కొన్నే అయినా గుర్తించినవి మరెన్నో ఉన్నాయని అభిప్రాయలు వ్యక్తం అవుతుంది. రాయచోటి నియోజకవర్గం రామాపురం, లక్కిరెడ్డిపల్లె, రాయచోటి మండలాల్లో ఉపాధి పనులకు కూలీలు మొగ్గు చూపుతుంటారు.

కూలీల హాజరులో అవకతవకలు: ఉపాధి హామీ పథకంలో లేబర్ మెటీరియల్ పేమెంట్స్ రెండు రకాల నిధులు ఉంటాయి. మెటీరియల్(కట్టడాలు నిర్మాణాలు) కొలతల ప్రకారం ఉంటాయి. కట్టడాలు నిర్మించిన వాటి వివరాలు కంటికి రికార్డుల ప్రకారం కనిపిస్తుండగా లేబర్ పేమెంట్స్‌లో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగేందుకు వీలు ఉండడంతో దీనినే ఆ శాఖ అధికారులు సిబ్బంది ఆసరా చేసుకుని అక్రమాలు అవినీతికి తెరలేపుతున్నట్లు తెలుస్తోంది. కూలీలు తక్కువగా హాజరైన ఎక్కువగా నమోదు చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పెరిగిన గిరాకీ: ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ కీలక పాత్ర ఉంటుంది. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గతంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని గ్రామస్థాయి నాయకులు అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. కొన్నిచోట్ల ఫీల్డ్ అసిస్టెంట్‌లను మార్చడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు మంచి ఆదాయం ఉండడంతో దీనికి పోటీ పెరిగింది. సంవత్సరానికి ఒకసారి సామాజిక తనిఖీలు నిర్వహించడం, తూతూ మంత్రంగా అవినీతిని చూపించడం అవసరమైతే కొంత మొత్తం ఉపాధి సిబ్బంది నుంచి వసూలు చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో అవినీతికి అడ్డుకట్ట వేయడానికి కూలీలలో చైతన్యం తీసుకురావాలని మేధావుల అభిప్రాయపడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం పనులు సక్రమంగా పూర్తిస్థాయిలో నిర్వహించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

దళిత మహిళను దగా చేసిన వాలంటీర్

పట్టా మార్ఫింగ్ చేసి ఇంటి స్థలం కబ్జా..- నిలదీసి నిరసన తెలిపిన మహిళను చంపుతానని బెదిరింపు..

న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన వితంతు మహిళ...

విశాలాంధ్ర-మదనపల్లె : భర్త చనిపోయి అయినవారు కూడా లేని ఓ ఒంటరి దళిత మహిళను పెత్తందారుడు వాలంటీర్ వైసిపి పార్టీని అడ్డు పెట్టుకుని దగా చేశాడు. దళిత మహిళ పేరుతో మంజూరైన ఇంటి పట్టాను మార్ఫింగ్ చేసి ఏకంగా ఆ స్థలాన్ని కబ్జా చేశాడు. అంతటితో ఆగకుండా ఇంటిని నిర్మించేశాడు. అక్రమ కట్టడాన్ని అడ్డుకోబోయిన దళిత మహిళను చంపుతానని వాలంటీర్ బెదిరిస్తున్నాడని బాదితురాలు శుక్రవారం మధ్యాహ్నం సర్కార్ తోపు గ్రామ సచివాలయం ఎదుట నిరసన తెలిపింది. కురబలకోట మండలం లో వెలుగు చూసిన ఘటనకు సంబంధించి బాధితు రాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోట మండలం, సర్కారు తోపులో కాపురం ఉంటున్న దళితుడు లేట్ వెంకటరమణ భార్య కమల (34) కు 2014లో ఆర్ ఓసి నెంబర్ /351/2014 అప్పటి కురబలకోట తహసిల్దార్ ఇంటి పట్టా మంజూరు చేశారు. కడు పేదరికంతో కాలం వెలదీస్తున్న వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో కమల తన కుమారులు మోక్ష, వెంకట శివనాథ్ అనే ఇద్దరు పిల్లలు ఉండడానికి ఇల్లు కూడా లేని ఆమెకు కుటుంబ భారం మీద పడింది. అద్దె ఇంట్లో ఉంటూ కూలి పనులతో కాలం వెలదీసేది. ఈ క్రమంలో బిడ్డల సంరక్షణ కోసం భిక్షాటన చేసు కోవడానికి కేరళకు వెళ్ళింది. ఆమె తిరిగి వచ్చేసరికి వైసిపి పార్టీకి చెందిన అదే ఊరిలో ఉండే వాలంటీర్ కృష్ణమూర్తి కమల ఇంటి స్థలాన్ని కబ్జా చేసి యదేక్షగా ఇంటిని నిర్మించేశాడు. ఎలా కడతారని కమల వాలంటీర్ బండపల్లి కృష్ణారెడ్డి అలియాస్ కృష్ణమూర్తిని నిలదీయడంతో ఆమెను కొట్టి చంపుతానని పార్టీని అడ్డు పెట్టుకొని బెదిరింపులకు దిగాడు. బాధితురాలు పలుమార్లు వైసిపి ప్రభుత్వంలో అధికారులను

-2లో

నేటి నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నేటి నుండి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుకానున్నదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం నెహ్రూ రోడ్డులోని టిడిపి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ నేడు ఉదయం 11 గంటలకు టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారం భించనున్నారని, కావున పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, క్రియాశీలక కార్యకర్తలతో ప్రొద్దుటూరు నియోజక వర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టను న్నట్లు, భారీగా సభ్యత్వాల నమోదు లక్ష్యంగా ముందు కు వెళుతున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ గా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు. కావున 2024-2026 సంవత్సరానికి గాను టిడిపి సభ్యత్వాలు

-5లో

బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్న పుల్లారెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యార్థుల కు రాష్ట్ర స్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ ఎస్ టి ఈ - 2024) బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును కర్నూల్ లోని జి పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన అవార్డు ల ప్రదానో త్సవం లో జె.ఎన్.టి.యూ అనంతపూర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ రావు చేతుల మీదు గా అందుకున్నారు. ఇదే కార్యక్రమం లో బి.టెక్ ఈఈఈ చదివిన కాగితి భార్గవి కు బెస్ట్ ఎలక్ట్రికల్ మరి యు ఎలక్ట్రా నిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థి-2023 అవార్డు మరియు కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ చదివిన కార్తీక్ కోవి కు బెస్ట్ స్టూడెంట్ ఇన్నోవేటర్-2023 రాష్ట్ర అవార్డు లు అందుకున్నారు. ఈ సంవత్స రము గాను 3 అవార్డులను దక్కిచ్చుకోవడం ఆనందం గా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు మరియు విద్యార్థులు అవార్డులు అందుకున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ ను, కాగితి భార్గవి ని మరియు కార్తీక్ కోవి లను అభినందించారు.

వాలంటీర్లను విధుల్లో కొనసాగించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర -రామసముద్రం : రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 60 వేల మంది వాలం టీర్లను , అందులో బలవంతంగా రాజీనామాలు చేయించిన వాలంటీర్లను యదావిధిగా కొనసాగిం చాలని ఏఐటీయూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు . శుక్రవారం రామసముద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద వాలంటీర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లందరిని కొనసాగిస్తామని, 10 వేలు వేతనం వాలంటీర్లు అందరికీ ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తుందని, ఇప్పటికీ వాలంటీర్ల బకాయి వేతనాలు కానీ, కొనసాగింపుపై స్పష్టతగానీ, పెంచుతానన్న వేతనంపై క్లారిటీ ఇవ్వటం లేదని ఆరోపించారు. తక్షణం కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, వాలంటీర్ల అసోసియేషన్ నాయకులు ఫయాజ్, బాబాజాన్, వెంటా చలపతి, వెంకటరెడ్డి,సల్మా, కిరణ్, పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్స్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : లింగ నిర్ధారణ పరీక్షలు స్కానిం గ్ సెంటర్స్ చేయటం నేరమ అని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్. పి.శాంతికళ తెలిపారు. లింగ నిర్ధారణ నిషేధిత చట్టం తనిఖీలు భాగంగా శుక్రవారం సాయి భరద్వాజ్ నర్సింగ్ హోమ్ మరియు తాతిరెడ్డి రామలింగారెడ్డి నర్సింగ్ హోమ్ లను సందర్శించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. శాంతి కళ మాట్లాడుతూ స్కానింగ్ కేవలం బిడ్డ ఎదుగుదల మరియు లోపాలను చూడడానికేనని అన్నారు.మగ, అడ తలింగ నిర్ధారణకు కాదని తెలిపారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటరకు 50,000 జరిమానా విడిస్తారని డాక్టరకు జైలు శిక్ష విడిస్తారని తెలిపారు. అలాగే డాక్టర్ సర్టిఫికెట్లను రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

...దగా చేసిన వాలెంటీర్

(మొదటి పేజీ తరువాయి) ఆశ్రయించిన అధికారులు ఆమెకు న్యాయం చేయలేదు. శుక్రవారం తన ఇంటి ముందు ఆందోళనకు దిగి తను న్యాయం చేయాలని నిరసన చేపట్టింది. అధికారులు న్యాయం చేయకపోతే బిడ్డలకు విషమిచ్చి ఆత్మ హత్య చేసుకుని చనిపోతానని తెలిపింది. జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ స్పందించి న్యాయం చేస్తాడా..? లేదా వేచి చూడాల్సి ఉంది.

ఆచార్య పద్మ రుణం తీర్చుకున్న విసి కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్ : శుక్రవారము యోగి వేమన విశ్వవిద్యా లయం ఇన్చార్జి విసి గా ఉన్న కృష్ణారెడ్డి పై గతంలో లైంగిక ఆరోపణలు విచారణ కమిటీకి కన్వీనర్ గా ఉన్న ఆచార్య పుత్తా పద్మ కు ఇంచార్జ్ రిజిస్ట్రార్ పదవి కట్టబెట్టి ఆ రుణం తీర్చుకున్నారని ఒకరికి ఒకరు తోడుగా అందరూ అక్రమార్కుల యూనివర్సిటీలో ఉన్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి వలరాజు, కె శివశంకర్ తీవ్రంగా విమర్శించారు. పరీక్షల విభాగంలో పనిచేసిన ఆచార్య పుత్త పద్మ అవినీతి అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయని అంతేకాకుండా లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రస్తుత ఇంచార్జ్ ఉపకులపతి కె కృష్ణారెడ్డి పై వచ్చిన లైంగిక ఆరోపణల విచారణ కమిటీకి కన్వీనర్ ఉండి కృష్ణారెడ్డికి అనుకూలంగా విచారణ నివేదిక ఇచ్చారని ఆరోపించారు.లైంగిక ఆరోపణలపై అనుకూలంగా విచారణ చేసినందుకు ఆమె రుణం రిజిస్ట్రార్ పదవీ కట్టబెట్టి తీర్చుకున్నా రన్నారు. రిజిస్ట్రార్ పదవి గుట్టు చప్పుడు కాకుండా నియ మించారని పుత్త పద్మ రిజిస్ట్రార్ హోదా లో మరొకరిని పదవి లో నియమించే వరకు తెలియకుండా దాచారన్నారు. విశ్వవిద్యాలయంలో మొత్తం అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఒకరినీకి ఒకరు సాయం చేసుకుని అందరూ కలిసికట్టుగా అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. అవినీతి అక్రమాలు అరాచకాలకు పాల్పడని ఆరోపణలు లేని వ్యక్తులను ఉన్నత పదవులు నియమించాలని వారు కోరారు. కృష్ణారెడ్డి చేసే అరాచకాలు అన్ని బయట పెడతామన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిని విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఉండకూడదని పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సనాతన ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : సనాతన ధర్మ పరిరక్షణలో తెలుగునేలకు ప్రత్యేక గుర్తింపు గౌరవము ఉన్నాయని ఆ ధర్మాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందని సనాతన ధర్మసారధి బిరుదంకి తులు ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. హైదరాబాద్ మియాపూర్ లోని ప్రగతి ఎన్ క్లేవ్ ప్రగతి మైదానములో 24/10/2024 రాత్రి సనాతన ధర్మము దేవాలయాల పరిరక్షణ అంశాల పైన ప్రసంగం చేశారు. అనంతరం ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ ను అపార్ట్మెంట్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో విశ్రాంత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కార్యదర్శి చక్రవర్తి. జిల్లా విద్యాశాఖధికారి మావిల్ల లోకనాథం, ప్రముఖ రంగస్థలం నటులు నాగముసేయ్య, పురాణ ప్రవచన కర్త డాక్టర్ సత్యనారాయణ, విద్యారంగానికి చెందిన సుబ్బారెడ్డి శ్రీరాములు, ఆర్టిసి ఆర్ఎం కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో తెలుగునేలకు ప్రత్యేక గుర్తింపు గౌరవము ఉన్నా యని ఆ ధర్మాన్ని కాపాడు కోవలసిన బాధ్యత అందరి పైన ఉందని సనాతన ధర్మసారధి బిరుదంకితులు ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. హైదరాబాద్ మియాపూర్‌లోని ప్రగతి ఎన్ క్లేవ్ ప్రగతి మైదానము లో 24/10/2024 రాత్రి సనాతన ధర్మము దేవా లయాల పరిరక్షణ అంశాలపైన ప్రసం గం చేశారు. అనంతరం ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ ను అపార్ట్మెంట్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ ములో విశ్రాంత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కార్య దర్శి చక్రవర్తి. జిల్లా విద్యాశాఖధికారి మావిల్ల లోకనాథం, ప్రముఖ రంగస్థలం నటులు నాగమునే య్య, పురాణ ప్రవచన కర్త డాక్టర్ సత్యనారాయణ, విద్యారంగానికి చెందిన సుబ్బారెడ్డి శ్రీరాములు, ఆర్టిసిఆర్ ఎం కృష్ణశర్మ పాల్గొన్నారు.

అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: గ్రామాలు సామాజి కంగా ఆర్థికంగా పరిపుష్టి చెందితే అభివృద్ధి ఫలాలు అందుతాయన్న మహా త్మాగాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. మైసూరువారిపల్లి గ్రామంలో డ్రైనేజీ, కాలువల వ్యవస్థ, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నిదులు 2 కోట్ల రూపాయల వ్యయంతో శుక్రవారం ఉదయం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి కొరకు శ్రీకారం చుట్టామన్నా రు.డ్రైనేజీ, కాలువలు, సిమెంట్ రోడ్డు పనులు శరవేగంగా పూర్తి చేయ డానికి వివిధ శాఖల అధికారులు సమన్వ యం తో ముం దుకు పోవాలన్నారు. నియో జకవర్గ వ్యాప్తం గా ప్రజలందరికీ సౌల భ్యంగా అన్ని రహదారు లను అనుసంధానం చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో కారుమంచి సంయుక్త,కట్టా గుండయ్యనాయుడు, తాతంశెట్టి నాగేంద్ర, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,సిఐ హెమసుందర్ రావు, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు,పిఆర్ డిఇఇ తిప్పన బాలనరసింహులు,గునిపాటి చెన్నరాయుడు, జోగినేని మణి, వరకూటి నాగరాజ,సూరపురాజు సుబ్బరాజు, కొమ్మా శివ,పందేటి వెంకటరామరాజు, అకేపాటి సుకుమార్ రెడ్డి, కంచిరాజు రామరాజు, సొలాపక్షి చంద్రశేఖర్, ఉత్తరాది శివకుమార్,పగడాల చంద్ర శేఖర్, వెంకటేష్,సాలవ రమణరాజు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు మోటివేషన్ సెమినార్

విశాలాంధ్ర-మదనపల్లె:- మదనపల్లి సమీ పంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కు కెరీర్ ఆపర్చునిటీస్ ఆఫ్టర్ ఇంజనీరింగ్ పైన మోటివేషన్ సెమినార్ ఇవ్వడం జరిగి నది. దాన్ని జితేంద్ర తివారి లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థు లకు కెరీర్లో ఎలా ముందు కెళ్లాలో వివరించా రు. కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. లింగారెడ్డి విద్యార్థుల ఉద్దేశిం చి మాట్లాడు తూ విద్యార్థులు ఇలాంటి ఎన్నో సెమినార్లలో పాల్గొని ఇక్కడ చెప్పే అనేక విషయాలను విని కెరీర్ను ఎలా మలుచు కోవాలని తెలుసుకొని భవిష్యత్తులో ముందు కెళ్లాలని కెరీర్ని అద్భుతంగా మలుచుకో వాలని వివరించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. సతీష్ బాబు వివిధ విభాగాధి పతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

రక్తదానంతో పునర్జన్మ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రక్తం యొక్క ఆవశ్యకతను ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రభావం వలన రక్త కొరతను దృష్టిలో ఉంచ ుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో కడప స్థానిక బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాల్సిందిగా కోరారు. మరో అతిథిగా విచ్చేసిన సిఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సిఆర్ఐ సునీల్ జయంత్ మాట్లాడుతూ వాతావరణ ప్రభావాల వలన కొన్నిసార్లు రక్తం కొరత ఏర్పడుతుందని అలాంటి రక్త కొరతను తగ్గించేందుకు ఈ రక్తదాన శిబిరాలు ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి 50 కేజీల బరువు ఉన్న యువతీ యువకులు రక్తదానం చేసేందుకు అర్హులని, రక్తం యొక్క ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని రక్తదానం చేసేందుకు నడుం బిగించాల న్నారు.రక్తదాన శిబిరం దిగ్విజయంగా పూర్తి అవ్వడానికి తమ వంతు సహకారం అందించిన హెచ్డిఎఫ్సి బ్యాంక్ కడప వారికి, చరుగుంట్ల శ్రీనివాసులుకి చింతల శ్రీనివా స్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు కళావతి, వసంత, విజయ్, కాశి, హెచ్డిఎఫ్సి కడప బ్రాంచ్ సభ్యులు, నెహ్రూ యువ కేంద్రం సిబ్బంది ప్రేమ్ కుమార్, కళ్యాణి, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

27న ఉచిత కంటి చికిత్సా శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె : చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ప్రతి నెల నాలుగవ ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత కంటి చికిత్సా శిబిరం నిర్వహించబడునని నిర్వాహకులు చిన్ని తెలిపారు.ప్రతి నెల నాలుగవ ఆదివారం అనవాయితీగా నిర్వహించే ఉచిత కంటి చికిత్సా శిబిరాలు ద్వారా ఇప్పటి వరకు వేల మందికి దృష్టి లోపాలు తగ్గించి చూపును అందించడం జరిగిందన్నారు.కావున కంటిలో శుక్లం ఉన్నవారు,కంటి చూపు తగ్గి ఇబ్బందులు పడుతున్న వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.27వ తేది స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంట ల వరకు జరిగే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు చిన్ని,9440078976, 9849173171 నెంబర్లను సంప్రదించవచ్చునన్నారు.

జిల్లా క్రికెట్ టీంకు జమ్మలమడుగు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - జమ్మలమడుగు : కడప జిల్లా క్రికెట్ టీంకు జమ్మల మడుగు పట్టణా నికి చెందిన విద్యా ర్థులు ఎంపికైనట్టు ఎస్.జి.ఎఫ్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలోని కృష్ణ క్రికెట్ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ తీసుకుంటున్న 4 గురు విద్యార్థులు అండర్ 17 విభాగంలో షేక్ మహమ్మద్ సల్మాన్, వెంకట గిరీశ్, లక్కీ రేవంత్ మరియు అండర్ 14 విభాగంలో రామ్ చరణ్, ఇర్ఫాన్, ప్రత్యూష్ ముగ్గురు కడప జిల్లా క్రికెట్ టీంకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతా యని ఈ క్రికెట్ పోటీల్లో కడప జిల్లా టీం నుంచి జమ్మలమడుగు చెందిన విద్యార్థులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా టీంకు ఎంపికైన విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు అభినందనలుతెలిపారు. జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

పశు గణనకు పాడి రైతులు సహకరించాలి

విశాలాంధ్ర-రాజంపేట: 21 వ అఖిలభారత పశుగణన-2024 కార్యక్ర మానికి పశు వైద్యాధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు పాడి రైతులు సహకరించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి కే.గుణశేఖర్ పిళ్ళై తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నటల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన రాజంపేట డివిజన్ కేంద్రాన్ని సందర్శించారు. పశువైద్యాధికారులు, సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పశుగణన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం కూచివారి పల్లెలో నట్టల నివారణ కార్యక్రమంలో పాల్గొని పశువులకు మందులు త్రాపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ మందులను ప్రభుత్వం రెండు దఫాలుగా ఉచితంగా అందజేస్తుందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి జీవాలకు నట్టల నివారణ మందులు త్రాపించాలి కావున, మిగిలిన రెండు దఫాలు పాడి రైతులు మందులు కొనుగోలు చేసి పశువులకు ఇవ్వాలని సూచించారు. పశుగణన కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని పశు వైద్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎన్.సురేష్ రాజు, సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్, డాక్టర్ భాగ్యవతి, జె వి ఓ ఎం.వరదయ్య, ఎల్ ఎస్ ఏ బసవరాజు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లను కప్పుకుపోయిన కంపచెట్లు

పట్టించుకోని అధికారులు-ఆందోళనలో ప్రయాణికులు

విశాలాంధ్ర - బద్వేలు : నియోజకవర్గంలోని గోపవరం మండలం పాయకట్టులో ఉన్న బ్రాహ్మణ పల్లె సూరిపల్లి కొత్త రేఖలకుంట ఎస్ రామాపురం లాంటి తదితర సుమారు 60 గ్రామాలకు ఉన్న రహదారికి ఇరువైపులా కంపచెట్లు కప్పుకు పోయా యి. గట్టుపల్లె పేరుమీద ఉన్న ఆర్టీసీ బస్సు ప్రతిరోజు ఈ రోడ్డు వెంబడి రాకపోకలు జరుగుతు తూ ఉంది. అయితే రహదారి కి ఇరువైపులా విపరీతం గా ఉన్న కంపచెట్ల వల్ల ఆర్టీసీ బస్సును రద్దు చేస్తామని డిపో అధికారి ప్రకటించాడని అక్కడ ఉన్న గ్రామీణులు లబోదిబోమంటున్నారు.కంప చెట్లను తొలగించమని పలుమార్లు ఉన్నత అధికారులతో పాటు స్థానిక అధికారుల ను పలుమార్లు కోరిన ఇంతవరకు ఎటు వంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లకు తోడు అదుగడుగునా స్పీడ్ బ్రేకర్లు వేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఒక పక్క స్పీడ్ బ్రేకర్లు మరోపక్క కంపచెట్లు ఉండడంతో ఆర్టీసీ బస్సును మేము ఈ రోడ్డు వెంబడి తిప్పలేమని అధికారులు పేర్కొంటున్నా రు. అవసరం లేని చోట్ల రోడ్డుకు ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించమని అధికారులకు అర్జీ ద్వారా కోంమని ఇటు కంపచెట్లను తొలగించడం గాని అటు స్పీడ్ బ్రేకర్లను తొలగించే విషయంపై అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యలు ప్రారంభమయ్యా యని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పాటు ఉన్నతాధికారులు కూడా స్పందించి వెంటనే రోడ్డుకు కప్పుకుపోయిన కమ్మ చెట్లతో పాటు అవసరం లేని చోట ఉన్న స్పీడ్ బ్రేకర్లను కూడా తొలగించి ఆదుకోవాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.

ఫ్రైడేడ్రైడే ద్వారానే దోమలను అదుపుచేయవచ్చు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బికోడూరు మండలం లోని బి.కోడూరు గ్రామములో ఫ్రైడే డ్రైడే, కార్యక్రమాన్ని స్థానిక వైద్యులు, డాక్టర్ వినీత్ కుమార్ రాజు, డాక్టర్, ఉదయకుమార్ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డిలు పాల్గొని దోమల వలన కలుగు జ్వరాలు, వాటి నివారణ,దోమల అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి నివారణ పద్ధతులను తెలియజేశా రు. బి.కోడూరు సచివాలయం,పరిధిలోని గృహాలను సందర్శించి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం ల చేత ఫీవర్, లార్వా, సర్వే చేయించి, ఫ్రైడే డ్రైడే కార్యక్ర మాన్ని, టి.నరసింహా రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్, పోరుమామిళ్ల, పరిశీలించడం జరిగింది. దోమల ద్వారా వచ్చు జ్వరాలు, ముఖ్యంగా మలేరి యా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదలగునవి రాకుండా ఉండాలంటే, ముందు దోమలను మనంద రమూ కలసి కృషి చేస్తేనే నియంత్రణ చేయగలమని ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం, ఫ్రై డే డ్రై డే, పాటిస్తే, దోమలను, గ్రుడ్డు, లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలుగుతామని వారు ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడుకోవా లని, దోమ కాటుకు గురై వచ్చే జ్వరాల వల్ల ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోయి, లక్షలు ఖర్చులు పెట్టుకోవద్దని, ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించు కోవాలని, పరిస రాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల న్నారు. అనంతరం గ్రామం లో లార్వా బ్రీడింగ్ ప్లేసెస్ గుర్తిం చి అబేట్ మందు ను ఆశాకార్యకర్తల చేత పిచికారీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమములో సీహెచ్ఓ. నాగమని, హెల్త్ సూపర్వైజర్ జాన్ విలి యం, విజయ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, రామతీర్థం, నాగేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఫార్మ సిస్ట్, వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ వేదవతి, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు: సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ అక్బర్ అలీ విజ్ఞప్తి చేశారు. ఓపెన్ స్కూల్ నిర్వహణపై సంబంధిత గాలివీడు బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాల అడ్మిషన్లపై శుక్రవారం ఆయన సమీక్షించిరి. 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవతరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈనెల 31వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రెండు వేల అడ్మిషన్లు పూర్తి అయ్యాయని ఈ సంఖ్య మరింత పెంచేలా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్ మాట్లాడుతూ 200 రూపాయల అపరాధరుసుం తో ఈనెల 26వ తేదీ నుండి 29వ తారీకు వరకు, 500 రూపాయలు అపరాధ రుసుం తో ఈనెల 30, 31 తేదీలలో దరఖాస్తు చేసుకో వచ్చన్నారు.పదవ తరగతిలో చేరడానికి 14 సంవత్స రాలు నిండిన వారు , ఇంటర్మీడియట్ లో చేరడానికి పదవ తరగతి పాస్ అయ్యి 15 సంవత్సరాల నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్ర మంలో గాలివీడు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు దుర్గేశ్వర రాజు ,మొహిద్దీన్ భాష, కోఆర్డినేటర్ నాగరాజు, మహేశ్వరయ్య, మధుమతి, శివా నంద్,శివారెడ్డి , రమణయ్య , వెంకటయ్య,నిర్మల దేవి,షబానా,సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

దారి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర- సంబేపల్లి : సంబేపల్లి మండలం నారాయణరెడ్డి గారి పల్లి గ్రామం కొండవాండ్లపల్లి బీసీ కాలనీలో గత 40 సంవత్సరాలు నుండి రోడ్డు ఆక్రమణలో ఉండగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో మరియు వారి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారంతో శుక్రవారం రోజు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ ఆక్రమణ రోడ్డును బీసీ కాలనీకి వచ్చే విధంగా సంబధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారము దిశగా కృషిచేయడం జరిగింది, ముందు ప్రభుత్వాలకు ఎన్నో సార్లు మొర పెట్టుకున్న ఎవరు స్పందించిన పాపాన పోలేదు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి త్వరిత గతిన సమస్య తీర్చినందుకు కొండవాండ్ల పల్లే ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అలాగే వారికి కృతజ్ఞతలు తెల్పడంతో పాటు వారి వెంట ఎప్పటికీ తోడుగా ఉంటామని, వారు చేసిన మేలును ఎప్పటికీ మర్చిపోమని మనస్పూర్తిగా ధన్యవాదాలు గ్రామ ప్రజలు తెలియజేశారు.

విద్యార్థికి గాయాలు

విశాలాంధ్ర- గాలివీడు: మండలకేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠ శాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి రేహాన్ తలకు గాయాలయ్యాయి.తోటి విద్యా ర్థుల కథనం మేరకు శుక్రవారం పాఠశాలకు వెళ్లిన రేహాన్ తరగతిగదిలో ఉండగా ఉపాధ్యాయుడు రైటింగ్ ప్యాడ్ తో కొట్టడం వలన తీవ్ర రక్తస్రావం కావడంతో ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స చెయ్యగా నాలుగు కుట్లు పడ్డట్టుగా సమాచారం.అయితే అలాంటిదేమీ లేదని విద్యార్థుల తోపులాటలో స్వల్పగాయా లయ్యాని ప్రధానోపాధ్యాలు చెప్పుకొచ్చారు. ఇదిలావుండగా సెప్టెంబర్ 15 వ తేదీన ఇదే పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని చితకబాదిన ఉందంతం జిల్లా విద్యాశాఖ అధికారుల వద్దకు వెళ్లి తల్లిదండ్రులను బుజ్జగింపులతో కేసులు లేకుండా రాజీ చేసిన ప్రయత్నం మరువకముందే మరో ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ నేపథ్యంలో బాయ్స్ హైస్కూల్ లో జరుగుతున్న వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం

షార్ట్ టెండరు ప్రకటన

టెండరు నోటీసు నెం. : 08/ఇఇ/ఆర్ఐసి/ కెడిపి/ 2024-25 తేది : 25-10-2024

వైఎస్ఆర్ జిల్లా యందు 148.05 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 27 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది: 29-10-2024 టెండరు స్వీకరణకు చివరి తేది 02.11.2024 మ॥3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పని వేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది. సం/- కార్యనిర్వాహక ఇంజనీరు

ఉచితంగా చెత్త బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర – బద్వేలు : తోపుడు బండి వ్యాపారస్తు లకు చెత్త బయట వేయకుండా చెత్త బుట్టలలో వేసి సాయంత్రం పూట చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు అందులోనే వేయవలెనని కమిషనర్ సూచించారు. షాపులయందుగల చెత్త ఎట్టి పరిస్థితులలో రోడ్ల పైన గాని బహిరంగ ప్రదేశాల లో గానీ వేయరాదని తెలిపారు. చెత్త బయట వేసిన షాపు యజమానులకు మరియు తోపుడు బండ్లలో వ్యాపారము చేయు వారికి కౌన్సిలింగ్ ఇవ్వడము జరిగింది. అందులో భాగముగా ప్రతి తోపుడు బండి యజమానికి చెత్తబుట్ట ను ఉచితముగా పురపాలక సంఘము నుండి ఇవ్వడము జరిగింది ఇప్పటికే చెత్త బయట వేసిన పలు షాప్ లకు జరిమానా విధించడం జరిగింది.పట్టణంలో సాయంత్రం పూట ప్రత్యేకచెత్త సేకరణ వాహనాలు తిరుగును అందు లో మాత్రమే వేయవలెను నాలుగు ప్రధాన రోడ్లలలోచెత్త బయట వేయకుండా పరిశీలించుటకు ఉదయము 5.30 నుండి 23 మంది శానిటరీ సెక్రటరీ లను నియమిం చడము జరిగింది.వీరు చెత్త బయట వేసిన వారికి జరిమానా విధించడంతో పాటు అంగడి లైసెన్సు పన్నులను కూడా వసూలు చేస్తారు.పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవల సినది గా విజ్ఞప్తి చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర- రామాపురం : రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారిలోని రామాపురం మండ లం కుమ్మరపల్లి పంచాయితీ. సురకవాండ్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని డాక్టర్ జనార్ధన్ రెడ్డి మామిడి తోట సమీపంలో గురు వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో రెండు స్కూటర్లు ఢీకొని హరినాథ్(46) అనే వ్యక్తి గురువారం తిరుపతి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందగా మరో వ్యక్తి సయ్యద్ నూర్ భాషా కు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపా రు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కుమ్మరపల్లి పంచాయ తీ సూరక వాండ్లపల్లె చెందిన పల్ల హరినాథ్ రాయచోటి చికెన్ సెంటర్లో రోజు పనిచేసే వాడు. రోజు మాదిరే పని ముగించుకొని స్కూటర్ లో ఇంటికి వస్తు మార్గమధ్యలోనే డాక్టర్ జనార్ధన్ రెడ్డి తోట వద్దకు రాగానే వెనక వైపు లక్కిరెడ్డిపల్లెకు చెందిన సయ్యద్ నూరు భాష రాయచోటి నుంచి లక్కిరెడ్డిపల్లి కుస్కూటర్ ముందు వెళ్లే స్కూటర్ను ఢీకొంది.ఈ సంఘటనలో పల్లా హరినాథ. నూర్ భాషా కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స కోసం 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పల్లా హరినాథకు మెరుగైన చికిత్స కోసం తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నూర్ భాషాను కడప రిమ్స్ కు తరలించారు. హరినాథ్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కెజిపిజి సెట్ 2024 సక్సెస్ మీట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కెయస్ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్మెం ట్ స్టడీస్ విజయ వంతంగా నిర్వహించిన కెజిపిజి సెట్ 2కె24 ఈ ఏడాది ఏప్రిల్ లో నిర్వహిం చారు. పరీక్ష ఫలితాల సక్సెస్ మీట్ శుక్రవారం కె ఓ ఆర్ ఆడిటోరి యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల విద్యా సంస్థల ఎండి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి విద్యార్థులను అభినందిం చారు. మొదటి ర్యాంకర్ షేక్.జైబా ను వరించింది. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ విద్యార్థికి ఉచిత విద్యా అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రస్తుత మార్కెట్ కావల్సిన స్కిల్స్ అందించేందుకు ముందుం టామని తెలిపారు.

పనిలో మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని గాండ్లవీధి అంగన్వాడి కేంద్రంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా సైకియా ట్రిక్ సోషల్ వర్కర్ సుమన్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభా గ్యం అని మానసిక ఆరోగ్యం లేనిదే అసలు ఆరోగ్యమే లేదని, మానసిక ఒత్తిడి ఆందోళన వంటి సమస్యల వలన చిన్న వయస్సులోనే రక్తపోటు మధుమేహం గుండెపోటు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు, కావున ఈ వ్యాధులపై అవగాహన పెంచుకొని వైద్యం పొందాలన్నారు, మానసిక రుగ్మతలపై ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు ప్రతి సంవత్సరం ఒక నేపథ్యం థీమ్ నిర్ణయిస్తారు, ఈ సంవత్సరం థీమ్ పని ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని ప్రధానంగా చేశారన్నారు, ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా మానసిక వ్యాధులు నిర్మల పట్ల అవగాహన పెరగాలన్నారు ,నిరాశ ఆందోళన వంటి సమస్యలను మొగ్గ దశలోనే గుర్తించగలిగితే వాటిని సులభంగా నివారించవచ్చు మత్తు పానీయాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి క్రమం తప్పకుండా యోగా మెడిటేషన్ చేయాలన్నారు, మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలన్నా రు.ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడుతున్న వారు వైద్యశాలకు వెళ్లలేని పరిస్థితిలో 14416 నెంబర్ కి కాల్ చేసి సలహాలు సూచనలు తీసుకోగలరని వైద్య సదుపాయం కొరకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఓ పి నెంబర్ 06 లో కానీ కడప రిమ్స్ నందు ఓ పి నెంబర్ 3 నందు గాని వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జయలక్ష్మి అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకో పేర్నినాని

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డిపై వైయస్సార్ కాంగ్రెస్ నాయకుడు పేర్ని నాని అవాకులు చవాకులు పేలుతున్నాడని నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్రమైన పరిణామా లు ఉంటాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ సుశీల్ కుమార్ ఒక ప్రకట నలో తెలియజేశారు. అన్నా చెల్లెలు కుటుంబ ఆస్తి తగాదాలలో పేర్ని నాని తలదూర్చి వైయస్ షర్మిలారెడ్డి చులకనగా మాట్లాడటం నానికి మంచి పద్ధతి కాదు అని ఈ విషయంలో దమ్ము ధైర్యం ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి విలేకరులు అడిగిన ప్రశ్నలకు అన్నిటికీ సమాధానం చెప్పి నిరూపించుకోవాలని జగన్‌కు సవాల్ విసిరారు. పేర్నినాని చిల్లరగా సినిమా డైలాగులతో షర్మిలమ్మను పోల్చడం పేర్ని నాని చిల్లరతనానికి నిదర్శనమని సుశీల్ కుమార్ అన్నారు. అక్క చెల్లెమ్మలు అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ సొంత చెల్లి మీద తల్లి మీద కేసులు ఎందుకు వేశాడో, తనపై 9 ఈడీ కేసులు, 18 సిబిఐ కేసులు ఎందుకు ఉన్నాయో ప్రజలకు వివరించాలని. తల్లికి చెల్లికి ఇచ్చిన ప్రేమగా ఇచ్చిన ఆస్తులను మళ్లీ లాక్కోవడం ఒక అన్నను ప్రపంచంలో ఎక్కడా చూడలేదని.జగన్ ను అరెస్టు చేపించాలని వైయస్ షర్మిల కుట్ర పన్నుతున్నారని షేర్లు విత్ డ్రా చేసుకోవడం ద్వారా కొత్త ప్రచారానికి వైయస్సార్ పార్టీ నాయకులు తెర లేపుతున్నారని పూర్తిగా అవాస్తవం అని.పది సంవత్సరాలు తనపై ఉన్న కేసులకు కనీసం ఒక్కసారి కూడా కోర్టుకు వెళ్లలేదని రాబోవు మూడు నాలుగు నెలల్లో కచ్చితంగా సిబిఐ కోర్టు జగన్ ను జైల్లో పెడుతుందని ఇందులో ఎటువంటి సందేహం ఉండదని కాంగ్రెస్ పార్టీని కానీ వైయస్ షర్మిల రెడ్డిని కానీ విమర్శిస్తే తాము చూస్తూ ఊరుకోమని సుశీల్ కుమార్ హెచ్చరించారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని స్థానిక విశ్వభారతి పాఠశాలలో ఎస్.ఐ. రవీంద్ర బాబు ఆధ్వర్యంలో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు " సైబర్ క్రైమ్ " పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. రవీంద్ర బాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువ మంది ప్రజలు సైబర్ క్రైమ్ బారీన పడుతున్నారని , సైబర్ క్రైమ్ అంటే ఆన్లైన్ లో మనకు తెలియకుండానే మన బ్యాంక్ ఖాతా నుంచి నగదును అపహరించడం , అలాగే మనం గోప్యంగా ఉంచుకున్న సమాచారాన్ని దొంగలించడం లాంటివి జరుగుతున్నాయన్నారు. కాబట్టి యువత చిన్న వయసు నుంచే సైబర్ క్రైమ్ ల పై అవగాహన కలిగి ఉండేందుకు వ్యాస రచన పోటీలు , వకృత్వ పోటీలు నిర్వహించి ప్రథమ , ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య , హెడ్ మాస్టర్ ఆర్.రవీంద్ర , హెడ్ కానిస్టేబుల్ రాం ప్రసాద్ యాదవ్ , కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం , పాఠశాల ఉపాధ్యాయులు దర్బార్ , ధను కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, అంకిత భావంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్‌కు అడుగు పడుతోందని మానవత సంస్థ అధ్యక్షులు గాండ్లపేంట ఖాదర్ బాషా, మానవత చైర్మన్ ఆరమాటి శివగంగి రెడ్డి అన్నారు. రాయచోటి మానవత సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీ మోడల్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఉత్తమైన పదవ తరగతికి సంబంధించిన నలుగురు విద్యార్థిని, విద్యార్థులకు మానవతా ప్రశంస పత్రాలతో పాటు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. తల్లిదండ్రుల ఆశలు, గురువుల ఆశయాలకు అనుగుణంగా పిల్లలు నడుచుకోవాలన్నారు. లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యాలను సాధిం చినప్పుడే భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరుకోగల రన్నారు. మానవత సంస్థ తమ పాఠశాలను గుర్తించి విద్యా ర్థిని, విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడే విషయాలను తెలియజేసి విద్యార్థులను ప్రోత్సహించి నగదు ప్రోత్సాహాలు అందజేసి మానవత సంస్థ వారికి ప్రిన్సిపల్ రేఖ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈకార్యక్రమంలో మానవత సెక్రట రీ అంకం జయచంద్ర రెడ్డి,గౌరవ అధ్యక్షులు వెంకటరమణ, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు బ్రహ్మానందం రెడ్డి, మండల కన్వీనర్ చింత రెడ్డి వేంకట్రామి రెడ్డి, మాజీ అధ్యక్షులు గుండ్లూరు వెంకటేష, రామచంద్ర రెడ్డి, ట్రెజర్ మురళి, పాఠశాల వైఎస్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్, సిబ్బంది సుబ్బారెడ్డి, గోపాల్ గౌడ్, రామకృష్ణ, సలోమి, లక్ష్మిప్రసన్న, గీతాంజలి, ఖానాం, రజనీకృష్ణ, సుభాషిణి, శారద, రహీమా, సహనాజ్, మహేశ్వర రెడ్డి, చిరంజీవి, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే మెగా డిఎస్సీ నిర్వహించాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగం నియమకాలలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ మాదిగ మండిపడ్డారు. మెగా డీఎస్సీ విష యంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నియమక జరపాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అను బంధ సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తం గా ఉద్యమ తీవ్రతం చేస్తామని అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన డిఎస్సీ నియమకాయలలో మాదిగ మాదిగ ఉపకులాలకు చెందిన వేలాది మంది డీఎస్సీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని ఇటువంటి సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి ఇతర మంత్రి వర్గాలు చర్యలు తీసు కోవాలని విన్నవించారు. 30 సంవత్స రాల సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ మాదిగ ఉప కులాల చదువుకున్న విద్యార్థులకు అందేలా అన్ని విధాలుగా అన్ని శాఖలకు సంబంధిం చిన ఉద్యోగ నియమకాలు చేయాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, వెంకటేష్ మాదిగ పాల్గొన్నారు.

...చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆ పరిసరా ల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి.చిన్న పిల్లలను బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచు కోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదా రులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారు చేసినా వాటిని వినియోగించినా అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామ న్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకు న్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 100 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందిం చాలని, సమాచారం అందించిన వారి వివ రాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపియస్ తెలిపారు.

ప్రమాదంలో మరణించిన వ్యక్తిని గుర్తించండి: సీఐ

విశాలాంధ్ర - ఖాజీపేట : కడప– కర్నూ ల్ జాతీయ రహదారిపై మండల పరిధిలోని చెన్నముక్కపల్లె క్రాస్ రోడ్డు వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్తు తెలియని వ్యక్తి (43) మృతి చెందాడని స్థానిక సీఐ మోహన్ తెలి పారు. మృతి చెందిన వ్యక్తి యొక్క వివరా లు తెలిసిన యెడల ఖాజీపేట పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన 9121100623 మొబైల్ నెంబర్‌కు కాల్ చేయవలసిందిగా సీఐ మోహన్ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నియోజకవర్గం లో 20 మంది లబ్ధిదారులకు శుక్రవారం రూ . 19,94 591/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి , టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి . అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు.

పశువుల గణన తప్పనిసరి

విశాలాంధ్ర-సుండుపల్లె: పశువుల గణనా కీలకం తప్పనిసరి అని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.విజయ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పస్సం వర్ధక శాఖ కార్యాలయంలో శుక్రవారం పసుఖండన పోస్టర్లను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్లకు ఒకసారి జరిగే పశుగణన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. గొర్రెలు, మేకలు, ఆవులు, ఎనుము లు, ఎద్దులు, కోళ్లు మొదలైనవి ఎన్ని ఉన్నాయో లెక్కించాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు రైతులతో మాట్లాడి వారు ఇచ్చిన వివరాల మేరకు లెక్కించాలన్నారు. అలాగే లెక్కించిన పశుగణన లెక్కల సంపదను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో పాల్గొన్న పోలీసులు

విశాలాంధ్ర- రాయచోటి: అన్నమయ్య జిల్లాలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో పర్యావరణ పరి రక్షణలో పోలీసుల కు సవాళ్లు అనే అంశంపై జిల్లాలోని పలువు రు పోలీసులు ఉత్సాహంగా వ్యాసరచన పోటీలకు హాజరయ్యా రు. పోలీస్ కేసులు నమోదు చేయాల్సిన పోలీసులు చదువుకునే రోజులు గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా వ్యాసరచన పరీక్ష రాశారు. ఈ పరీక్షలను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా నిర్వహించగా డిఎస్పి బి.చిన్న కృష్ణ పోటీ పరీక్షలను పర్యవేక్షించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆంజనేయులు, పద్మా వతి, రాజా, అరిపుల్లా ఖాన్, సర్ఫాద్, ఆర్ఎస్ఐలు రవి, అల్లావుద్దీన్, హాజరతయ్య పోలీసులు పాల్గొన్నారు.

... టీడీపీ సభ్యత్వ నమోదు

(మొదటి పేజీ తరువాయి) పొందదలిచినవారు ఆన్లైన్ ద్వారా కానీ, సభ్యత నమోదు కార్యక్రమానికి వచ్చి తమ సభ్యత్వాలను పొం ద వచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, సీనియర్ టిడిపి నాయ కులు ఐవీ సుధాకర్ రెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ : కలెక్టర్

కృతజ్ఞతలు తెలిపిన వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రైవేటు విద్యాసంస్థల్లో అక్రిడిటేషన్ కలిగిన పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పి స్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నా రు. శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అక్రిడిటేషన్ కలిగిన పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీపై ఆదేశాల పత్రాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చేతుల మీదుగా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అక్రిడిటేషన్ కలిగి, జర్నలిస్టులుగా పని చేస్తున్న చాలామంది పేదరికంలో ఉన్నారని, వారి పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించడం అవసరమని తెలిపారు. ఈ సదుద్దేశంతోనే జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థలన్నీటికి పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వమని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భం గా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్కు మరియు జిల్లా సంయుక్త కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు శ్రీనివాస్, కృష్ణయ్య, సాయి ప్రతాపరెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా దోమల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య కోరారు. రాయచోటి పట్టణం యస్ యన్ కాలనీ సమీపంలోని యస్టీ కాలనీలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యన్.కొండయ్య, రాష్ట్ర ఎంటమాలజికల్ కన్సల్టెంట్ కొండారెడ్డి, జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్, డిపియమ్ డాక్టర్ రియాజ్, వైద్య సిబ్బంది కాలనీ ప్రజలకు దోమల అభివృద్ధి చెందకుండా తీసుకోవలసిన, పాటించాల్సిన అంశాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమతెరలు వాడాలని నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తినకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్, యన్.జయరామయ్య, ఏయన్యమ్ అనురాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ్ రాజ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని 12 డివిజన్ ఇంచార్జ్ మని భూషన్ రెడ్డి ఆధ్వర్యంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి కడప తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి కుమారుడు యువ నాయకుడు రెడ్డప్ప గారి శ్రావణ్ రాజ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణి భూషణ్ రెడ్డి, శశి భూషణ్ రెడ్డి, ఫణి భూషణ్ రెడ్డి లు మాట్లాడుతూ. మా యువ నాయకుడు శ్రావణ్ రాజ్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని కోరా రు. ఈ కార్యక్రమం లో మైనం మల్లీ, జయ రాం, మహమ్మద్ హుస్సేన్, భక్కు ఆంజనే యులు, సూర్యనారాయణ రాజు, గంగిరెడ్డి, సురేష్, దస్తగిరి, కోనయ్య, రాజా, ఆనంద నాయుడు, వెంకటరాజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సభలో తహసిల్దార్ కోసం రైతుల ఎదురుచూపు

విశాలాంధ్ర-సుండుపల్లె: గత ప్రభుత్వం లో జరిగిన సర్వేలో తప్పులను, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా గ్రామాలలో ప్రత్యేకంగా గ్రామ సభలను కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ రీ సర్వే పేరుతో గ్రామసభలను నిర్వహిస్తోంది. సుండుపల్లె మండలంలో మాత్రం తూతూ మంత్రంగా సభలు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని భాగంపల్లెలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో అధికారుల కోసం రైతులు ఎదురు చూడాల్సి వచ్చింది. రీ సర్వేలో జరిగిన తప్పులను సవరించుటలో భాగంగా భగంపల్లెలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. శుక్రవారం 11-30 గంటలకు కూడా తహసిల్దార్ దైవాదినం గ్రామ సభకు హాజరుకాక పోవడం గమనార్హం. గ్రామ సభకు మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య,గ్రామ రెవెన్యూ అధికారి విజయ లక్ష్మి,గ్రామ సర్వేయర్లు సమయానికి హాజరయ్యారు. గ్రామ సభకు వచ్చిన రైతులు తమ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వెళితే సారొస్తాడు వుండండంటూ విఆర్ఓ,సర్వేయర్ లు కూర్చోబెట్టారు. 11-30 గంటల వరకు కూడా తహసిల్దార్ రాక పోవడంతో కొందరు రైతులు భోజనం టైంకు వస్తారులే అంటూ నిట్టూర్చారు. అయితే సుమారు11-40గంటలకు గ్రామ సభకు వచ్చిన తహసిల్దార్ దైవాదీనం మాత్రం ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారు. గ్రామ సభలో ఒక గంట సమయం కూడా అధికారి లేరని మధ్యాహ్నం కొందరు రైతులు తెలిపారు. పేరుకే గ్రామసభలోని సమస్యలు పరిష్కరించేదేవరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

నిరాశ్రయులకు వస్త్రధానం, అన్నదానం

విశాలాంధ్ర - బద్వేలు : కీర్తిశేషులు బద్వేలు విలియం కొండయ్య 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయం నందు ఆయన కు ఘనమైన నివాళులు అర్పించి, పువ్వులతోటి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ హనుమంతు వెంకటసుబ్బయ్య , ఆశ్రయంలోని వృద్ధులను పేరుపేరునా పలకరించి వివిధ ప్రాంతాలకు చెందినటువంటి నిరాశ్రయులైన వృద్ధులు అనేక రకమైన సమస్యలతో బాధలతో అందరూ ఆనంద నిలయం చేరి ఇక్కడ సేద తీరడం చూస్తూ ఉంటే, తనకు ఎంతో ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కలిగించిం దన్నారు. ఈ విధంగా నిరాశ్రయులైన వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు ప్రతి ఒక్కరు అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. వారి చేతుల మీదుగా వస్త్ర దానం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ జేమ్స్, కమలమ్మ, విజయమ్మ ,బద్వేల్ అరుణ్ కుమార్ సంధ్య రాణి బద్వేల్ ఇమ్మానియేల్ రాజు, లక్ష్మీదేవి, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విక్రమ్‌ను ఆదుకోవాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యా వారిపల్లికి చెందిన యువకుడు తుర్రా విక్రమ్ ను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని స్థానికులు కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు. శుక్రవారం ఉదయం రాజంపేటకు సత్యా షోరూంకు వెలుతున్న సమయంలో ఊటుకూరు మలుపు వద్ద అదుపు తప్పి లారీ ఢీకొని కాలు దెబ్బ తిని రక్తస్రావం అధికంగా జరిగింది. స్పృహ కోల్పోయారు. స్థానికుల సహాయంతో రేణిగుంట మండల పరిధిలోని కట్టా పుట్టాలమ్మ గుడి సమీపంలోని అమర కార్పోరేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. విక్రమ్ కు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విక్రమ్ సత్యా షోరూంలో సరిపోని జీతంతో పని చేస్తూ కుటుంబ జీవనం సాగిస్తున్నారు. వైద్యం ఖర్చులు ప్రభుత్వమే భరించాలని కోరుతున్నారు.

జగన్ రాజకీయ అంతానికి షర్మిల కుట్ర

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయంగా అంతమొందించాలన్న ఆశయంలో చంద్రబాబు, సునీతమ్మలు కలిసి షర్మిల కుట్ర పన్నుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ షర్మిల మాట్లాడేవన్నీ అపద్ధాలే అన్నారు. పదవి కాంక్షతో జగన్ శత్రువులతో జత కట్టారని అన్నారు. అన్నా, చెల్లెల అనుబంధంపై ఆమె మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉందన్నారు. తండ్రి వైఎస్సార్ ఆస్తులను జగన్‌కు, షర్మిలకు సమానంగా పంచి ఇచ్చారన్నారు. చెల్లెలుపై ఉన్న ప్రేమతో జగన్ తాను సొంతంగా సంపాదించిన ఆస్తిలోనూ వాటాలు ఇచ్చారన్నారు. అనివార్య కారణాల వల్లనే ఎన్.సి.ఎల్.టిని జగన్‌మోహన్ రెడ్డి ఆశ్రయించారన్నారు. షర్మిల అత్యాశ, అహంకారంతో తనకు హక్కులేని ఆస్తుల కోసం అన్ననే బజారుకు ఈడ్చుతోందన్నారు. 30ఏళ్ల క్రితం పెళ్లి అయిన షర్మిలకు వైఎస్సార్ చనిపోయిన తరువాత 14ఏళ్లకు ఏ రకంగా ఆస్తి వస్తుందని ప్రశ్నించారు. జగన్ సొంతంగా సంపాదించిన ఆస్తిలో 200కోట్ల సాయం చేశారని తెలిపారు. తన భర్త కష్టార్జితంలో ఆడపడుచులకు వాటా ఇస్తున్న అభ్యంతరం చెప్పని భారతి గారిని ప్రసంసించాల్సింది పోయి ఆమెపైన విమర్శలు చేయడం తగదన్నారు. సీఎం చంద్రబాబు ఏనాడైన తన కుటుంబం గురించి తోబుట్టువుల గురించి ఆలోచించారా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు తన సోదరీమణులకు ఒక్క ఆస్తిలో వాటా ఇచ్చారా అని నిలదీశారు. అలాంటి వారితో చేతులు కలిపి షర్మిల, జగన్‌ను రాజకీయంగా దెబ్బకొట్టాలనే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పన్ బి.లక్ష్మిదేవి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్లు మునివంశీధర్ రెడ్డి, భూమిరెడ్డి వంశీ, సత్యం, గుర్రం లావణ్య, ఆంజనేయులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని నిరుపేద రైతులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-పీలేరు :భూమిలేని నిరుపేద రైతులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని భారతీయ అంబేద్కర్ సేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్, పీలేరుకు చెందిన పాలకుంట శ్రీనివాసులు అన్నారు. సదుం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నందు ఎస్సీ ఎస్టీ ప్రతినిధులతో దళిత సీనియర్ నాయకులు మంద సీతాపతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ అంబేద్కర్ సేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు హాజరైనారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు దాదాపు కోటి మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని కావున భూమిలేని నిరుపేద రైతులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేసి నిరుపేద రైతుల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.350, పట్టణ ప్రాంతాల్లో రూ.450 వేతనం కల్పించాలని వీరు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, మందా సీతాపతి, ఎక్స్ ఎంపీపీ వెంకటస్వామి, రాంబాబు ,మదనమోహన్, వెంకటరమణ, కుమార్, రమణ, రెడ్డప్ప, చంద్ర, మల్లికార్జున ,రవి తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికుల తనిఖీలు, పునరావాసం పై అవగాహన

విశాలాంధ్ర- పీలేరు :బాలకార్మికుల తనిఖీలు మరియు పునరావాసం పై అవగాహన కల్పించడం జరిగిందని గ్రేట్ విజన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ జివి సుబ్రహ్మణ్యం బాబు తెలిపారు. కె.వి పల్లి, గర్నిమిట్టలో పలు షాపులు, ప్రయివేటు సంస్థలనందు మండల టాస్క్ ఫోర్సు కమిటీ సభ్యులు బాల కార్మికవ్యవస్థ నిర్మూలన గుర్చి అవగాహనా కార్యక్రమాలు మరియు తనిఖీలు నిర్వహించినారు. బాలలను పనిలో పెట్టుకున్న యజమానులకు తీవ్రమైన శిక్షలు ఉంటాయని తెలిపినారు. ఎవరైనా 18 సంవత్సరాల లోపల పిల్లలు చదువుకోడానికి ఇబ్బంది పడుతున్నట్లైతే మా సంస్థ ద్వారా వారికి విద్యా....వైద్యంతో పాటు సకలము చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోసహాయ కార్మిక అధికారి.కె.ఆర్. ఆనందబాబు డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం బాబు , గ్రేట్ విజన్ సొసైటీ అధ్యక్షులు - కేవీ పల్లి , మండల విద్యా శాఖ సిబ్బంది,నాగరాజా, శంకరయ్య,ఐ.సి.డి.ఎస్.సిబ్బంది, అన్నపూర్ణ వైద్య శాఖ వైద్యాధికారి అర్చన సిబ్బంది, పురుషోత్తం, సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, శ్రీ గట్టప్ప స్థానిక హెడ్ కానిస్టేబుల్ చంద్ర మరియు మాజీ తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్‌కు ఘన నివాళి :రాష్ట్ర ఎంఈఎఫ్ నేత విశ్వనాథ్ మాదిగ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన జవాన్ కొడవటికంటి రాజేష్ ఇటీవల ఛత్తీస్‌గఢ్ బిజాపూర్ ఇండో టిబెటన్ బార్డర్‌లో వీరమరణం పొందారు. వారి కుటుంబాన్ని శుక్రవారం ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ కలిసి పరామర్శించి,జవాన్ రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడిన తర్వాత వారు చెప్పిన విషయాలు విన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందవలసిన గౌరవ మర్యాదలు బెనిఫిట్స్ అంద లేదని వారు విన్నవించడంతో సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.. వారి యొక్క నిర్లక్ష్య సమాధానం పై ఆయన మండిపడ్డారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు ఈ వివరాలను ఫోన్ ద్వారా తెలియజేశారు.నవంబర్ 4వ తేదీన కడప జిల్లా పర్యటనలో భాగంగా మందకృష్ణ మాదిగ పర్యటనలో భాగంగా ఈ విషయాలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి అధికారులతో చర్చించడమే కాకుండా ఆందోళన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.వీర జవాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేశారని ఆయన విమర్శించారు.అనంతరం కక్కయ్య మఠం సమీపంలోని ఆది జాంబవ అన్నదాన సత్రంలో ఉమ్మడి కడప జిల్లాస్థాయి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం బ్రహ్మంగారిమఠం మండల ఎంఇఎఫ్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని నవంబర్ 4వ తేదీన మందకృష్ణ మాదిగ కడప జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాదిగ ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చుక బాబు మాదిగ,ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాథ్, జిల్లా నాయకులు యంబడి ఈశ్వరయ్య మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు జయరాం మాదిగ, సంజీవ్ మాదిగ, చెన్నయ్య మాదిగ, జయచంద్ర మాదిగ, నారాయణ మాదిగ, కైపు భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జీవన్ మాదిగ, పి ఓబన్న మాదిగ, పవన్ కళ్యాణ్ మాదిగ, బ్రహ్మంగారిమఠం మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ రావు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జగజీవన్ రావు మాదిగ, సురేంద్ర మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు గురురత్నం, కిషోర్ ప్రభాకర్ రావు వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

నేడు తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అనగా (శనివారం) 11 గంటలకు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సభ్యత్వం తీసుకోనున్నారని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ తెలిపారు.ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కార్యాలయాల్లో ఎమ్మెల్యేలు పార్టీ సభ్యత్వం తీసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర పార్టీ అధిష్టానం నిర్ణయించిందన్నారు.ఆ మేరకు నియోజకవర్గంలోని రామసముద్రం,నిమ్మనపల్లి, మదనపల్లె రూరల్,మదనపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసం వద్ద,తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 11 గంటలకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ప్రతి పసుపు సైనికుడికి ఎంతో అవసరమన్నారు.కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నిత్యావసర సరుకులు వితరణ

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణంలోని దేవతా నగర్ నందుగల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు శుక్రవారం వెంకప్ప కోట సచివాలయం పంచాయతీ సెక్రెటరీ కే.రవి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.మెహతాజ్, విలేజ్ సర్వేయర్ ఎం.భాస్కర్ నాయక్,మహిళా పోలీస్ అండ్ జిఎంఎస్కే డి.శ్రావణి కుమారి,డిజిటల్ అసిస్టెంట్ ఎస్.షాబీన్ తాజ్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించారు.చైతన్య స్వచ్ఛంద సేవా జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి పిల్లల యోగక్షేమములు విద్యా, వైద్యం,పోషకాహారం, ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల గురించి సంస్థలో జరుగు వివిధ కార్యక్రమాలు, పిల్లల దినచర్య గురించి వివరించారు.ఆధార్ కార్డు లేని పిల్లల వివరములు తెలియజేశారు.ఈ సందర్భంగా సెక్రెటరీ కే.రవి మాట్లాడుతూ పిల్లలు కావాల్సిన బర్త్ సర్టిఫికెట్లు,ఆధార్ కార్డులు, ఆరోగ్యం విద్య పట్ల ప్రభుత్వం అందించే పథకాలు పిల్లలకు చేరవేయు విధంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.మెహతా తమ జన్మదినం సందర్భంగా పిల్లలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి ముత్తు మధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మల్,ఉపాధ్యాయుల బృందం,పిల్లలు, వృద్ధులు వెంకప్పకోట సచివాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

రక్తదానం..ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని తేజ హాస్పిటల్‌లో ఉన్నటువంటి సులోచన అనే పేషంట్‌కు ఎమర్జెన్సీగా ఏబీ నెగెటివ్ బ్లడ్ కావాలని సిబ్బంది తెలపడంతో ఆమె బంధువులు ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ ఫౌండర్ మహమ్మద్ ఉమర్‌ను సంప్రదించారు. ఉమర్ వెంటనే స్పందించి రాజుపాలెం మండలంలోని కొర్రపాడు గ్రామానికి చెందిన మహబూబ్ హుస్సేన్ అనే యువకునితో రక్తదానం చేయించారు. ఏబీ నెగెటివ్ అరుదైన గ్రూప్ అని 100మందిలో ఇద్దరికి మాత్రమే ఉండే గ్రూప్ అని తాను అడిగిన వెంటనే ముందుకు వచ్చి రక్తదానం చేసిన మహబూబ్ హుస్సేన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం అనేది ప్రతి ఒక్కరు చేయాల్సిన బాధ్యత అని, యువకులు 3నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఫౌండర్ మహమ్మద్ ఉమర్ తెలిపారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో రక్తం కావాలంటే 80740 33598 అనే నంబరుకు సంప్రదించాలని కోరారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి : కమీషనర్ మల్లికార్జున

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రొద్దుటూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పనిచేయాలని కమీషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం టీ.బీ రోడ్డులోని ఎద్దుల వెంకటసుబ్బమ్మ గర్ల్స్ హైస్కూల్ వద్ద చెత్త తొలగించే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అలాగే మైదుకూరు రోడ్డులోని సున్నపుబట్టి వీధి ప్రధాన కాలువల పూడిక తీత పనులను శానిటేషన్ సిబ్బందితో సత్వరమే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

మెప్మా బజార్‌ను ప్రారంభించిన కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పురపాలక సంఘం మెప్మా సెక్షన్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సెంటర్‌లో ఏర్పాటుచేసిన మెప్మా బజార్‌ను కమీషనర్ మల్లికార్జున ప్రారంభించారు. అనంతరం డ్వాక్రా సంఘాల సభ్యుల తయారు చేసిన వస్తువులను మెప్మా బజారులో ప్రజలకు అందుబాటులో ఏర్పాటుచేయడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఈ ఎస్.మహలక్ష్మి, సీఓలు రసూలమ్మ, విమల, నాగలక్ష్మి, ఉషారాణి, హేమలత, శ్రీదేవి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి :కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనులు త్వరగా పూర్తిచేసి నిర్ణీత సమయంలో వాడుకలోకి తీసుకురావాలని కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. శుక్రవారం మార్నింగ్ విసిట్‌లో భాగంగా మున్సిపల్ స్టేడియం, జువెనైల్ హోమ్, మరియు సైన్స్ మ్యూజియం ప్రాంతాలను ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు.మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఇంజినీరింగ్ విభాగ పనులను పరిశీలిస్తూ, వచ్చే నెలలో నిర్వహించబడే ఆర్మీ ర్యాలీ రిక్రూట్మెంట్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి ఎల్ నరసింహ , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగసుబ్బయ్య స్కూల్ సూపర్వైజర్ ఫరూక్ అహ్మద్, జోనల్ హోమ్ సూపర్డెంట్ పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షలు కఠినతరం

విశాలాంధ్ర-కడప : కడపలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎన్ ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌కు స్వాగతం పలికిన సందర్భంగా యాంటీ ర్యాగింగ్ అబ్జర్వెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ సెక్రటరీ కమ్ సివిల్ జడ్జి శ్రీ.ఎస్.బాబా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ర్యాగింగ్ వల్ల కలిగే దుష్ఫలితాలు, దానికి విధించే శిక్షలను వివరించారు. ర్యాగింగ్ పూర్తిగా నిషిద్ధమని, సీనియర్లు, జూనియర్‌ల మధ్య ఆరోగ్యకరమైన చర్చ జరగాలని ప్రిన్సిపాల్ డా.ఎ.సురేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.విజయ్ భాస్కర్, ప్రొఫెసర్, హాస్టల్ వార్డెన్ డా.సునీల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాజు దాసరి మరియు వైద్య కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

చేతుల శుభ్రతతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర - ఖాజీపేట : చేతులు శుభ్రత గా ఉంచుకోవడంతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని మండల విద్యాశాఖ అధికారి సత్య నాగరాజు పేర్కొన్నారు. "డేటాల్ బనేగా స్వస్త్ ఇండియా "ప్రాజెక్ట్‌లో భాగంగా అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత వారోత్సవాల సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల పుల్లూరు ఎస్టీ కాలనీ , ఎం పి పి పత్తూరు మెయిన్ స్కూల్ నందు విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై సార్డ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి సత్య నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ చేతులను శుభ్రంచేసుకోవడం వల్ల వ్యాధికారక క్రిములు నశించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శివశంకర్, ప్రసాద్, డిబిఎస్ ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, వాలంటీర్ ఉపేంద్ర విద్యార్థిలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

విశాలాంధ్ర -రాజంపేట: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే, కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని రాజంపేట మండల అధ్యక్షులు గన్నె నరసయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 26వ తేదీ నుండి చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.రాజంపేట మండల కమిటీ, గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు సీనియర్ నాయకులు పాల్గొనాలన్నారు.

మాదకద్రవ్యాల మత్తులో యువత పడద్దు -పీలేరు అర్బన్ సీఐ, ఎస్ఐల ఉద్బాటన

విశాలాంధ్ర-పీలేరు:మాదకద్రవ్యాల మత్తులో ముఖ్యంగా యువత పడకూడదని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్, పీలేరు అర్బన్ ఎస్ఐ.బాలకృష్ణ లు తెలిపారు. శుక్రవారం స్థానిక సంజీవ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో వారు మాటలాడుతు యువతకు మంచి భవిష్యత్తు ఉందని, అలాంటిది మాదకద్రవ్యాల మత్తులో పడి తమ జీవితాలను తమ చేతులారా నాశనం చేసుకుంటునారని అన్నారు.మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పుతోంది. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరించింది. మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. టీబీ, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారు. మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వృద్ధులుగా కనిపించేవారు కొందరుంటే, ఇంకొంత మంది జీవచ్ఛవాల్లా కాలం గడుపుతున్నారు.నేడు మత్తుపదార్థాలు సేవించే వారిలో ఎక్కువగా 15-50సంవత్సరాల్లోపు వారు ఉండటం విచారకరం. డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను కోల్పోతుంటారు. సన్నిహితులకు దూరంగా గడుపుతారు, కోపంగా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని అభిప్రాయం. డ్రగ్స్‌లో వివిధ రకాలు ఉంటాయి. ముక్కు ద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజెక్షన్‌ల రూపంలో తీసుకునేవి, పొగపీల్చేవిగా ఉంటాయని తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్న యువత మత్తుపదార్థాలు తీసుకొని ప్రాణాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో పీలేరులో మాదకద్రవ్యాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

వికలాంగులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి -సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం వికలాంగులను అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ అధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, వికలాంగులు కలసి శుక్రవారం ఉదయం స్థానిక రెవెన్యూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ మానస కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ వికలాంగుల పట్ల ప్రభుత్వం స్పందించి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.ప్రతి వికలాంగునికి 2 శెంట్లు భూమిని మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎటువంటి ష్యూరిటి లేకుండా 2 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.అసైన్ మెంట్ కమిటీ సమావేశంలో ప్రతి వికలాంగుడికి 2 ఎకరాలు బంజరు భూములు ఇవ్వాలన్నారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో సిపిఐ ప్రజా సంఘాలు వికలాంగులకు అండగా నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వ యంత్రాంగాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు శెట్టిపల్లి పెంచలయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పి ప్రకాష్, విహెచ్ పిఎస్ కోడూరు మండల కార్యదర్శి ఇంద్రమ్మ, వికలాంగుల నాయకులు శీను,అరుణ, మాదవి,దేవి తదితరులు పాల్గొన్నారు.

వైవియూలో పికాసో జయంతికి కార్యశాల ఆకట్టుకున్న పికాసో చిత్రం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యాలయం అంతర్జాతీయ చిత్రకారుల దినోత్సవం సందర్భంగా లలిత కళా విభాగం ప్రపంచ చిత్రకారుడు పాబ్లో పికాసో జయంతిని పురస్కరించుకుని పికాసో చిత్రాల సరళి పై ఒకరోజు వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భం గా. విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు ఆధ్వర్యంలో పికాసో చిత్రకళా సౌరభాన్ని తెలుసుకోవడంతో పాటు , పికాసో చిత్రాల పై డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం భారీ పికాసో చిత్రాన్ని విద్యార్థులు అప్పటికప్పుడు చిత్రీకరించారు. విద్యార్థులు పికాసో కి చెందిన వివిధ చిత్రాల నకళ్లు చిత్రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విశ్వవిద్యాలయ ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ, ప్రిన్సిపాల్ ఆచార్య రఘునాథ రెడ్డి, ఆర్ట్స్ విభాగం డీన్ ఆచార్య కంకణాల గంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆచార్య పద్మ మాట్లాడుతూ ప్రపంచ చిత్రకళా రీతులలో ఒక క్రొత్త వరవడి సృష్టించిన పికాసో చిరస్మరణీయుడని అన్నారు. సామాజిక జీవనాన్ని ప్రతిపాదించేలా చిత్రాలు ఉన్నప్పుడు ప్రజలు ఆకర్షిస్తారన్నారు. ఆచార్య రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక చిత్రకళ కి ఆద్యుడు పికాసో అని, ఆఫ్రికన్ ఆర్ట్ నుండి ఏవిధం గా స్ఫూర్తి పొందాడో వివరించారు. గీచిన చిత్రాలను మార్కెటింగ్ చేసుకునే నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు.లలిత కళల శాఖ అభివృద్ధికి కానీ ఎప్పుడూ ముందు ఉంటామని చెప్పారు. హ్యూమానిటీస్ డీన్ ఆచార్య గంగయ్య మాట్లాడుతూ పీకాసో కమ్యూనిస్ట్ భావజాలం గల వాడని అందుచేత చిత్ర కారుడి గా స్పందించి స్పానిష్ సివిల్ వార్ గురించి గీసిన గుయర్నికా చిత్రవిశేషాలను ఉటంకించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. ఈరప్ప. బి. చినరాయుడు. ఎం. వాసవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తకు యల్లటూరు పరామర్శ

విశాలాంధ్ర-రాజంపేట: జనసేన పార్టీ మద్దతుదారుగా గతంలో సర్పంచ్ గా పోటీ చేసిన నంద్యాల హరి ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు గాయం కావడంతో శుక్రవారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు ఊటుకూరు లోని నంద్యాల హరి ఇంటికి వెళ్లి పరామర్శించి తానున్నాననే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, పెడగాల సుధాకర్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పివిఆర్ కుమార్, నారదాసు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రాజంపేట: మండల పరిధిలోని ఊటుకూరు మలుపు వద్ద శుక్రవారం తిరుపతి నుంచి బళ్ళారి వెళ్ళుతున్న లారీ రోడ్డు పక్కన ఆగి ఉన్న స్కూటర్ ను ఢీ కొన్న ఘటనలో రాజంపేట సత్య షో రూం లో మేనేజర్ గా ఉద్యోగం చేస్తున్న అయ్యవారిపల్లికి చెందిన తుర్రా విక్రమ్ (25) తీవ్రంగా గాయపడ్డాడు. ఎడమ కాలు విరగడంతో చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పసుపులేటి శంకర్‌కు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర-రాజంపేట: ఆంధ్ర రత్న పురస్కారం అందుకున్న రాజంపేట స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం రాజంపేట న్యాయవాదులు పసుపులేటి శంకర్‌ను ఆయన చాంబర్లో కలిసి అభినందనలు తెలుపగా శుక్రవారం కడప జిల్లా న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు పసుపులేటి శంకర్ ను కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి కడప జిల్లా వాసుకి పురస్కారం రావడం ఈ ప్రాంత వాసులకు గర్వకారణమని గుర్రప్ప న్యాయుడు వ్యాఖ్యానించారు.

యర్రగుంట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : యర్రగుంట్ల నగర పంచాయతీ మాజీ మున్సిపల్ చైర్మన్ హనుమనగుత్తి ముసలయ్య (70) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ముసలయ్యను కుటుంబ సభ్యులు కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్యం విషమించడంతో ఆయన మృతి చెందాడు. ఎన్డీఏ కూటమి నాయకులు స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సోదరుడు శివనారాయణరెడ్డి, మేకల హరి ఓబుల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ముసలయ్యకు భార్యతో పాటు ఇరువురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

కార్యకర్తకు నివాళి అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర–సంబేపల్లి : శుక్రవారం రోజు రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం ప్రకాష్ నగర్ కాలని గొల్లపల్లిలో అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త తోక వెంకట రమణ మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తోక వెంకట రమణ లాంటి కార్యకర్తలను కోల్పోవడం నిజంగా పార్టీకి చాలా నష్టంగా భావిస్తున్నాము అలాగే వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అలాగే సుగవాసి కుటుంబం కూడా వారికి ఎప్పుడు తోడుగా నిలుస్తామని వారు భరోసా ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు వెన్నముక లాంటి వారు అలాంటి వారిని కంటికి రెప్పలా కాపాడు కోవడం మా బాధ్యతగా భావిస్తాం అలాగే వీరి కుటుంబానికి కూడా పార్టీ తరపున రావాల్సిన అన్ని ప్రోత్సా హకాలను వచ్చే విధంగా కృషి చేస్తాము అని ఈ సందర్భం గా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సుగవాసి ,అభిమానులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠోత్సవానికి మంత్రిని ఆహ్వానించిన మాజీ ఛైర్మన్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని శ్రీభునేశ్వరి సమేత శ్రీభుజంగేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవోపేతముగా జరిగే ధ్వజస్తంభ ప్రతిష్ట మహో త్సవానికి రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇంఛార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కి శివాలయ మాజీ ఛైర్మన్ ధ్వజ స్తంభదాత,శ్రీ పాలకొండ రాయ స్వామి డిగ్రీ కళాశాల అధినేత మండల ప్రవీణ్ కుమార్ ప్రోటోకాల్ ప్రకారం అందరికి ఆహ్వాన పత్రిక అందజేసి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. ఈ నెల 25 నుండి 27 వరకు నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహో త్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతువున్నా రు. ధ్వజ స్తంభ స్థాపనకు ఎటువంటి చందాలు స్వీకరించ బడవు అని ఛైర్మన్ పేర్కొన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేసి తీర్ధ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఛైర్మన్ కోరారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని మాజీ ఛైర్మన్ మండల ప్రవీణ్ కుమార్ పాత్రికేయులకు తెలిపారు.

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర–రామాపురం: గ్రామంలో ఇటీవల జరిగిన రీ సర్వే తో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని రీ భూ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కృపావతి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ పుత్తుకూరుపల్లిలో శుక్రవారం రీ సర్వేలో ఏర్పడ్డ భూ సమస్యలపరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొత్తుకూరిపల్లి గ్రామంలో ఇటీవలి కాలంలో 842-26 ఎకరాలు ఈ సర్వే చేయడం జరిగిందని అన్నారు. ఈ రీసర్వే వల్ల గ్రామ ప్రజలకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న గ్రామ సభ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఐ మండల సర్వేయర్ మధుసూదన్ రెడ్డి వీఆర్వో అమీర్ భాష, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు వినతి

విశాలాంధ్ర–కడప రూరల్ : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు లో ఖాళీ ఉద్యోగాలకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి భూములు కోల్పోయిన వారికి 50 శాతం ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్న శివయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్‌లు కోరారు. శుక్రవారం మంగళగిరి లోని టిడిపి కార్యాలయం లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీపిపి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 98 లో ఉన్నా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అక్రమంగా జీవో ఇచ్చి దొడ్డి దారిన 39 ని ఆర్‌టిపిపికి బదిలి చేసినట్లు చెప్పి ఉద్యోగాలు కట్టబెట్టారు. 39 మంది బదిలికి ముందు ఏ శాఖలో పనిచేశారు ఎప్పుడు ఉద్యోగంలో ఏ ప్రాతిపదికన చేరారు అన్ని వివరాలు గుట్టు చప్పుడు కాకుండా దాచిందన్నారు. వాటిపై విచారణ చేయాలని కోరారు.ఆర్ టి పి పి లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ (జెపిఎ) లు 300 పైగా ఖాళీలు ఉన్నా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు 2011నుండి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. కొంతమం దిని కాంట్రాక్టు ఉద్యోగులుగా చేర్చుకొని చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని ఇంకా అనేక మంది భూ నిర్వాసితులు ఎటు వంటి ఉద్యోగం ఉపాధి లేక తీవ్ర అవస్థలు పడుతున్నా రన్నారు. భూములు కోళ్ల పోయి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాల చుట్టూ కోట్ల చెట్లు అధికారుల చుట్టూ తిరిగి జీవితం కాలమే వృధా అవుతున్న ప్రభుత్వాలు స్పందించక పోవడం బాధాకరమన్నా రు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: పేదవాళ్లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది అని కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేదల సంక్షేమానికి ఎప్పుడు వెనుకాడదని మేము అడిగిన వెంటనే మా నియోజక వర్గానికి దాదాపు 40 లక్షల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అందించడం సంతోషదగ్గ విషయం అన్నారు. మొదటి విడతలో 12 లక్షల రూపాయలు రెండవ విడత లో 13 లక్షలు ఎల్ ఓ సి లతో కలుపుకొని దాదాపు 40 లక్షల రూపాయలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

కార్యకర్తకు నివాళి అర్పించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర–సంబేపల్లి : శుక్రవారం రోజు రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం ప్రకాష్ నగర్ కాలని గొల్లపల్లిలో అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త తోక వెంకట రమణ మరణించిన విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తోక వెంకట రమణ లాంటి కార్యకర్తలను కోల్పోవడం నిజంగా పార్టీకి చాలా నష్టంగా భావిస్తున్నాము అలాగే వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మండి పల్లి కుటుంబం కూడా వారికి ఎప్పుడు తోడుగా నిలుస్తామని వారు భరోసా ఇవ్వడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను కూడా ఓదార్చడం జరిగింది ,తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు వెన్నముక లాంటివారు అలాంటి వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం మా బాధ్యతగా భావిస్తాం అలాగే వీరి కుటుంబానికి కూడా పార్టీ తరపున రావాల్సిన అన్ని ప్రోత్సాహకాలను వచ్చే విధంగా కృషి చేస్తాము అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాలో పక్కాగా పశుగణన ప్రారంభం..!

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం నుంచి జాతీయ పశుగణనను ప్రారంభమైంది. ముందుగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్, కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డిల నివాసాలకు జిల్లా పశు వైద్యాధికారి శారదమ్మ తన సర్వే సిబ్బందితో కలిసి వెళ్లి 21వ పశు గణన సర్వేని ప్రారంభించారు. పశుగణన సర్వే.ప్రక్రియలో భాగంగా జిల్లా పశువైద్యాధికారులు.. పశుగణన కోసం నియమించి, శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బందితో 2025 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పశుగణన నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా జిల్లాలో పశువులు, పెంపుడు జంతువులు, గొర్రెలు, మేకలు, ఆవులు, ఎద్దులు, కోళ్ల ఎన్ని ఉన్నాయనే విషయాన్ని ఇంటింటికీ వెళ్లి పక్కాగా వివరాలను సేకరిస్తున్నారు. 2019లో జరిగిన గణన ప్రకారం ప్రస్తుతం జిల్లాలో ఆవులు, ఎద్దులు 44,656, గేదెలు 3,99,910, గొర్రెలు 9,83,684, మేకలు 3,62,582, పందులు 2,777, కోళ్లు 10,95,152 ఉన్నాయి. కాగా.. ప్రస్తుతం చేపట్టనున్న గణాంకాలతో ఈ లెక్కలు పక్కాగా తేలనున్నా యి. జిల్లాలో అక్టోబర్ 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు జరగనున్న పశు గణనలో పశువులు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, గుర్రాలు, ఒంటెలు, పందులు, కోళ్లతోపాటు ఇతర అన్ని రకాల పెంపుడు జంతువులు కలిపి మొత్తం 16 రకాలు ఉన్నాయి. ఈ పశుగణన నిర్వహణపై పశు వైద్య సిబ్బంది ఇప్పటికే గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సర్వే పద్ధతిని గతంలో మాదిరిగా కాకుండా గణన చేసే ప్రాంతంలోనే రైతు ఇంటి వద్దనే అన్నింటిని పరిశీలించి గణించి యాప్లో అప్లోడ్ చేయడం జరుగుతుంది. అప్లోడ్ చేసిన వివరాలను సూపర్ వైజర్లు, ఆపై జిల్లా అధికారులు పర్యవేక్షించి సంబంధిత ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డా. ప్రమోద్ కుమార్ రెడ్డి, డిడి డా.రంగ స్వామి, ఎడి డా.శ్రీధర్, లింగారెడ్డి, ఎన్యుమరేటర్ మోహన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు పీరియడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ఉర్దూ బాలికోన్నత పాఠశాల యందు 8, 9, 10 తరగతులు చదివే బాలికలకు నెలసరి సమస్యలపై అవగాహన సదస్సును ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ చిత్తా ప్రజ్వల రెడ్డి, బ్రయాన్స్ హాస్పిటల్ వైద్యురాలు చిత్తా అమితారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు యుక్త వయస్సు వచ్చిన తర్వాత పీరియడ్స్ రావడం అన్నది ప్రకృతి సహజమని ఆ సమయంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు తీసుకొంటే ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని ఆ సమయంలో శుభ్రతగా ఉండాలని సానిటరీ నాప్కిన్స్ తప్పకుండా వాడాలని తెలియ చేస్తూ ఎన్నో సలహాలు సూచనలు బాలికలకు అందించారు. ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు చిత్తా తామస్ రెడ్డి డాక్టర్ గీత సహకారంతో ప్రతి విద్యార్థినికి మెంస్ట్రోపీడియా బుక్స్ ఉచితంగా అందించారు. ప్రధానోపాధ్యాయుడు తిరివీధి జయరాములు, షరీఫ్, బాల రంగయ్య, వెంకట దేవి, కులుసుం, మహాలక్ష్మి, సల్మా తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మదర్‌థెరిసా ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర–కడప : గంజాయి నిర్మూలనకు జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నగరంలోని కొరియర్ కార్యాలయాలు, గోడౌన్ లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి) ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలో ఉన్న ట్రాన్స్ పోర్ట్, కొరియర్ కార్యాలయాలు, గోడౌన్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్శిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డి.ఎన్.సి.సి అధికారులు, పాల్గొన్నారు.